

T/TG/2025/1001/6866/1155

తెలుగు కే న్యూస్

తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 గురువారం 05-11-2026 పేజీలు:04 వెల:02

హుస్నాబాద్ లో ఎస్.వి. ఆటోమోటివ్ షోరూం ప్రారంభం



హుస్నాబాద్ నవంబర్ 04(తెలుగు కే 24 న్యూస్) హుస్నాబాద్ పట్టణంలోని హనుమకొండ రోడ్డులో సుధీర్ పెట్రోల్ పంపు పక్కన ఏర్పాటు చేసిన ఎస్.వి. ఆటహుస్నాబాద్ లో ఎస్.వి. ఆటోమోటివ్ షోరూం ప్రారంభంహుస్నాబాద్ పట్టణంలోని హనుమకొండ రోడ్డులో సుధీర్ పెట్రోల్ పంపు పక్కన ఏర్పాటు చేసిన ఎస్.వి. ఆటోమోటివ్స్ స్పేర్ పార్ట్స్ మరియు ఇతర వస్తువుల షోరూంను సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎస్సై పి. లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొలిశెట్టి రాజు, వైద్యం కిరణ్ ప్రసాద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగిడి ఐలయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ, పోతారం ఉపసర్పంచ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. షోరూం యజమాని ఈ. వేణు అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని బైక్ మెకానిక్‌లకు అవసరమైన స్పేర్ పార్ట్స్, యాక్సెసరీస్ సరసమైన ధరలకు అందుబాటులో ఉండడం సంతోషకరమన్నారు. ద్విచక్ర వాహనదారులు, మెకానిక్‌లు ఈ షోరూం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ షోరూం ప్రారంభోత్సవం కార్యక్రమంలో బిజెపి నాయకుడు పోలోజు రవీంద్ర చారి, బైక్ మెకానిక్‌లు, నిర్వాహకుని కుటుంబ సభ్యులు,మిత్రులు, తదితరులు పాల్గొన్నారుమోటివ్స్ స్పేర్ పార్ట్స్ మరియు ఇతర వస్తువుల షోరూంను సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎస్సై పి. లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొలిశెట్టి రాజు, వైద్యం కిరణ్ ప్రసాద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగిడి ఐలయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణ, పోతారం ఉపసర్పంచ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. షోరూం యజమాని ఈ. వేణు అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని బైక్ మెకానిక్‌లకు అవసరమైన స్పేర్ పార్ట్స్, యాక్సెసరీస్ సరసమైన ధరలకు అందుబాటులో ఉండడం సంతోషకరమన్నారు. ద్విచక్ర వాహనదారులు, మెకానిక్‌లు ఈ షోరూం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ షోరూం ప్రారంభోత్సవం కార్యక్రమంలో బిజెపి నాయకుడు పోలోజు రవీంద్ర చారి, బైక్ మెకానిక్‌లు, నిర్వాహకుని కుటుంబ సభ్యులు,మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హుల ఓట్లను తొలగిస్తే ఊరుకోం - ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాజకీయంగా చర్చ మొదలైంది. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరుల ఓట్లను తొలగిస్తే సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు ప్రక్రియపై ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఓటరు జాబితాల్లో అక్రమాలు, నకిలీ ఓట్లు, అనర్హుల పేర్లను తొలగించడం అవసరమే అయినప్పటికీ, ఆ ప్రక్రియలో నిజమైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు వేసే అవకాశం ఉండాలని పేర్కొన్నారు. జాబితాల సవరణ పేరుతో ఎలాంటి కారణం లేకుండా పౌరుల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీయడమే అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఓటరు జాబితాల నుంచి ఏదైనా పేరు తొలగించినప్పుడు అందుకు గల కారణాలను సంబంధిత వ్యక్తికి తప్పనిసరిగా తెలియజేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అంతేకాకుండా, పేరు తొలగింపుపై సంబంధిత పౌరుడికి ముందస్తు సమాచారం అందించి, తన వాదనను వినిపించుకునేందుకు తగిన అవకాశం కల్పించాలని కోరారు. అధికారుల పొరపాట్లు లేదా సాంకేతిక కారణాల వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయిన సందర్భాల్లో వాటిని వెంటనే పునరుద్ధరించే సమర్థమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటరు జాబితాల ప్రక్షాళన పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, ఏ ఒక్క అర్హుడూ తన ఓటు హక్కును కోల్పోకూడదని స్పష్టం చేశారు. అర్హులైన పౌరుల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించడంతో తెలంగాణ రాజకీయాల్లో అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

లద్నూర్ వాసి రచయిత్రి, సరోజన మృతి మాతృభాషకు తీరనిలోటు. చేర్యాల రచయితల సంఘం



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్ (4 నవంబర్) చేర్యాల:- మండల కేంద్రమైన చేర్యాలలో బుధవారం రోజు “”చేర్యాల రచయితల సంఘం”” ఆధ్వర్యంలో... తెలుగు భాష కవియిత్రి, రచయిత్రి, బండ సరోజన సంతాప సమావేశం ఏర్పాటు చేశారు. “”బండ సరోజన మృతిపట్ల చే.రసం”” నివాళి పాఠ్యపుస్తక రచయిత్రి, మాతృభాషా ప్రేమికురాలు , శ్రీమతి బండ సరోజన, మృతిపట్ల చేర్యాల రచయితల సంఘం ఆధ్వర్యంలో... రచయితలు,కవులు,కళాకారులు, సాహిత్యాభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. సరోజన మృతి మాతృభాషకు తీరనిలోటు అని పలువురు అభిప్రాయపడ్డారు. “”చేర్యాల ప్రాంత లద్నూర్ “” గ్రామానికి చెందిన సరోజన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో “”ఎస్.సి. ఈ.ఆర్.టి లో అధ్యాపకురాలి””గా, పాఠ్యపుస్తక రచయితగా, మాతృభాషకు విశిష్టమైన సేవలను అందించారని, ఆకాశవాణిలో ‘ “”లచ్చుమమ్మ ముచ్చట్లు”“ పేరుతో స్త్రీల సామాజిక జీవన విధానంపై కథానికలు వినిపించారని, “”లీడ్స్ విశ్వవిద్యాలయం”” ‘ఇంగ్లండు’ లో శిక్షణ పొందారని, 1,2 తరగతుల తెలుగు వాచకాలు రూపొందించడమే కాక ,పలుగేయాలు, వ్యాసాలు,నాటికలు రచించారని స్మరించుకున్నారు. ఇటీవల “”అక్టోబర్ 22 వ తేదీన”” “”అమెరికా లోని వర్జీనియా”” లో తన కూతురు అపర్ణ నివాసము లో మరణించారు. బుధవారం రోజున చేర్యాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ,నివాళులు అర్పించారు. బండ సరోజన మృతి “”మాతృ భాషకు తీరనిలోట””ని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ,కళాకారులు సాహిత్యాభిమానులు, వివిధ పార్టీల నాయకులు, ఎలికట్టె అయిలయ్య, వుప్పల ప్రభాకర్, గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, అంబటి అంజయ్య గౌడ్,అంకుగారి శ్రీధర్ రెడ్డి, పాశికంటి వెంకటరమణ, ఎక్కలదేవి సుధాకర్, బండ నాగమణి, రాళ్ళబండి పరిపూర్ణం, అంబాల రాములు, కూరపాటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు మండల ఎస్సై హారిక

సిద్ధవటం తెలుగు కే న్యూస్ , నవంబర్ 4 ఎంపీటీసీ ఎన్నికలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సిద్ధవటం మండల ఎస్సై హారిక తెలిపారు ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రమైన సిద్ధోటంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం మాట్లాడుతూ పొన్నవోలు,టక్కోలు ఎంపీటీసీ స్థానాలకు గురువారం జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజంపేట డిఎస్పి వెంకటరామయ్య ఆదేశాలతో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచన మేరకు రెండు ఎంపీటీసీ స్థానాలకు 40 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసామని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, ఆయా పార్టీల ఏజెంట్లు మాత్రమే ఉండాలని సూచించారు పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీ,, వరకు పరిసర ప్రాంతాల్లో ఎవరు ఉండకూడదని గొడవలు సృష్టిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు



బుధవారం రోజున గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జైపూర్ శ్రీపతి బాపు రావు రామారావుపేట గ్రామ పంచాయతీని



జైపూర్ నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి గంగాధరి రాజయ్య. ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ఈ పర్యటనలో పథకంలో బాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి “రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్” నిర్మించడం కోసం ముగ్గు పోయడం జరిగింది.అదే విధంగా “బోర్వెల్ రీచార్జ్ స్ట్రక్చర్” పనులను పరిశీలించడం జరిగింది.తదుపరి గెజిటెడ్ వెరిఫికేషన్లో బాగంగా ఇందిరమ్మ ఇళ్లు సందర్శించి యాప్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా ఎంపిడిఓ గారి వెంట గౌరవ సర్పంచ్ పులి రాజశేఖర్ ,జుఎ రాజమౌళి పంచాయతీ కార్యదర్శి రజిత వార్డు సభ్యులు, మరియు సీనియర్ మేట్ సురేష్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాప్తాడు ఘటన నేపథ్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



సిద్ధవటం తెలుగు కే న్యూస్, నవంబర్ 04: సిద్ధవట మండలం ఇటీవల రాప్తాడులో జరిగిన ఘటన నేపథ్యంలో, విద్యార్థుల్లో బాలికల భద్రత, వ్యక్తిగత రక్షణపై అవగాహన కల్పించేందుకు ఈరోజు భాకరాపేటలోని 11వ బెటాలియన్ ఏపీఎస్పీ యూనిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లిలియాంటీ ఈవ్ టీజింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటం, వ్యక్తిగత భద్రత, వేధింపులు మరియు అసురక్షిత పరిస్థితుల నుంచి తమను తాము రక్షించుకునే విధానాలు, అనుమానాస్పద లేదా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పాల్గొన్న వారు అసిస్టెంట్ కమాండెంట్/ శ్రీ పి. రాజశేఖర్ , లు మరియు యూనిట్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందారం గ్రామపంచాయతీ పరిధిలో జైపూర్ ఈరోజు తేదీ 4.11.2026




తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. కరువు ప్రభావం పర్యావసనం ఉపశమన చర్యలు పై అవగాహన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ ని నో కరువు వలన వర్షపాతం తగ్గి పంట ఉత్పత్తి తగ్గుతుంది, అలాగే తాగునీరు, సాగునీరు కి ఇబ్బంది ఏర్పడుతుందని ఆహారం కొరత ఏర్పడుతుందని విద్యుత్ కొరత ఉంటుందని, కావున గ్రామస్తులు నీటిని పొదుపు చేయాలని విద్యుత్ ఆదా చేయాలని , గ్రామ పంచాయతీ మోటార్లను బోర్వెలను ఒక క్రమ పద్ధతిలో నియంత్రిస్తూ సద్వినియోగం చేసుకోవాలని ,వ్యవసాయం పరంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని పశువులకు పశు గ్రాసం మరియు పశువుల నీటి తొట్టిలు ఏర్పాటు చేయాలని ప్రజలు ముందు ముందు జాగ్రత్తగా వహిస్తూ కరువు నుండి ఇందారం గ్రామపంచాయతీని కాపాడాలని ఇందారం గ్రామ సర్పంచ్ మహ్మద్ ఫయాజ్, శ్రీపతి బాపు రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, శ్రీనివాస్ మండల విద్యాధికారి, రాజ మల్లయ్య మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ , శ్రీమతి ప్రవంతి అగ్రికల్చర్ విస్తరణ అధికారి, శ్రీమతి శ్రీదేవి , లైవ్‌స్టాక్ వెటర్నరీ అసిస్టెంట్ , బాలయ్య ఏపీవో విబిజి రాంజీ, రాజమౌళి ఈసీ.తిరుపతి టెక్నికల్ అసిస్టెంట్.సుదర్శన్ ఫీల్డ్ అసిస్టెంట్ లు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు గార్లు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత ఉప సర్పంచ్ ఎలకటూరి శివ వార్డు సభ్యులు మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం గార్లు, ప్రజలకు తెలపడం జరిగింది, తదుపరి కరువు ను ఎదుర్కొనుటకు గ్రామస్తులు ఏకగ్రీవంగా నీటి పొదుపు విద్యుత్ పొదుపుకై తీర్మానం చేయడం జరిగింది, అదేవిధంగా కరువును ఎలా ఎదుర్కోవాలి అనే విషయం పై అవగాహన కల్పించే పోస్టర్ గౌరవ సర్పంచ్ మరియు ఎంపీడీవో గార్ల చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది, గ్రామంలో కరువును సమర్థవంతం ఎదుర్కొనుటకు తమ వంతు గా క్రమశిక్షణ గా ఆహారం నీటిని విద్యుత్ని పొదుపు చేస్తామని ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది,గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ యందు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ పిట్ కి ముగ్గు వేయడం జరిగింది. పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పథకాన్ని గౌరవ సర్పంచ్ మరియు ఎంపీడీవో గార్లు పరిశీలించడం జరిగింది.

నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



తెలుగు కే న్యూస్ చందంపేట. చందంపేట మండల కేంద్రానికి చెందిన కోడెల మహేష్ గుంటిపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన లక్ష్మీనరసింహ నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన జాలేనరసింహారెడ్డి్ూూజూచిత్రియాల చైర్మన్ ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాల్లో త్రాగునీరు అత్యంత ముఖ్యమని అన్నారు.. కావున చందంపేట మండల ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన మంచినీరు అందించాలన్నారు.. అదే విధంగా వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్లాంట్ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ఎప్పటికప్పుడు ట్యాంకులను సుద్ది చేస్తూ ప్రజలకు మంచినీరు అందించాలని సూచించారు..అనంతరం ప్లాంట్ నిర్వాహకులు నరసింహారెడ్డి నీ శాలువాతో సత్కరించి మాకు అన్ని విధాలుగా అండగా నిలిచిన జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వీజ్ఞ్ఞె నోముల మల్లయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య, సత్తిరెడ్డి, ఇప్ప తిరుపతి రెడ్డి, వెంకులు, సుధాకర్, కృష్ణయ్య, శ్రీను, ఆంజనేయులు, యుగంధర్, మహేష్, జగన్, మరియు చందంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

రెండు ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు రిటర్నింగ్ అధికారి, కృష్ణయ్య



సిద్ధవటం, తెలుగు కే న్యూస్ నవంబర్,4 మండలంలోని, పొన్నవోలు,టక్కోలు ఎంపీటీసీ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణయ్య పేర్కొన్నారు ఈ సందర్భంగా బుధవారం ఆయన సిద్ధవటంలోని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మాట్లాడుతూ ఎంపీటీసీ స్థానాల ఎన్నికలకు విధులకు హాజరైన శ్రీ అధికారులను ఒక పోలింగ్ కేంద్రానికి ఐదు మందిని ఏర్పాటు చేశామని రెండు ఎంపీటీసీ స్థానాన్ని కలిపి 8 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 40 మందిని ఏర్పాటు చేశామన్నారు వీరికి మూడవసారి పోలింగ్ ప్రక్రియ పై శిక్షణ ఇస్తూ వారికి పోలింగ్ సామాగ్రిని అందజేశామన్నారు ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి కన్సల్ట్ రూట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందిని పోలీస్ ఎస్కార్ట్ తో తరలించామన్నారు, గురువారం జరిగే ఎన్నికలకు సంబంధించి ఆయా పోలింగ్ అధికారులు ఏర్పాటు చేసుకుంటానున్నారు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగుతుందన్నారు పోలింగ్ జరగక ముందే ఇరు పార్టీల కు సంబంధించి ఏజెంట్ల సంతకాలు తీసుకొని వారికి ఖాళీ బ్యాలెట్ బాక్స్ ను చూపించి వారి ఎదురుగానే బాక్సింగ్ సీల్ చేస్తామని అనంతరం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందన్నారు ఎన్నికలు ముగిసిన అనంతరం పోలింగ్ బాక్సులను సీజ్ చేసి కడపలోని స్ట్రాంగ్ రూమ్ తరలిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి, తహసిల్దార్ విజయకుమార్, ఏవో సోమశేఖర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

బ్రౌన్ రైస్ అద్భుత లాభాలు



ఈ రోజుల్లో మనం ఎక్కువగా తెల్లటి అన్నాన్ని ఆహారంగా తీసుకుంటూ ఉంటాము. కానీ మారిన జీవన విధానం కారణంగా మనలో చాలా మంది కూడా ఎన్నో రకాల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.అందుకే చాలా మంది కూడా తెల్లబియ్యంతో వండిన అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్ ను ఎక్కువగా తీసుకుంటున్నారు. పొట్టు తీయని ఈ బ్రౌన్ రైస్ వైట్ రైస్ కంటే చాలా ఆరోగ్యకరమైనది. పైగా దీనిని తీసుకోవడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బ్రౌన్ రైస్ ను రోజూ తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు. చాలా అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. బ్రౌన్ రైస్ లో క్యాల్షియం, సెలీనియం, మెగ్నీషియం, మాంగనీస్, ఫోలేట్, బి కాంప్లెక్స్ విటమిన్స్ ఇంకా అలాగే ఫైబర్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి.అధిక బరువుతో బాధపడే వారు బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. అలాగే చాలా సమయం వరకు ఆకలి వేయకుండా ఉంటుంది. మన ధ్యాస ఇతర చిరుతిళ్లకు మీదకు కూడా వెళ్లకుండా ఉంటుంది.దీంతో మనం ఈజీగా బరువు తగ్గవచ్చు. ఇంకా అలాగే బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. బ్రౌన్ రైస్ లో ఫైబర్ అనేది ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. అందుచేత రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇంకా అలాగే బ్రౌన్ రైస్ గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి షుగర్ వ్యాధితో బాధపడే వారు దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఎల్లప్పుడూ అదుపులో ఉంటాయి.బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. దీనిలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో బాగా సహాయపడుతుంది. కొలెస్ట్రాల్, అధిక బరువు ఇంకా షుగర్ వంటి వ్యాధులతో బాధపడే వారు వైట్ రైస్ కంటే బ్రౌన్ రైస్ ను తీసుకోవడమే మంచిది. కానీ జీర్ణసంబంధిత సమస్యలు ఇంకా తక్కువ జీర్ణశక్తి ఉన్నవారు మాత్రం బ్రౌన్ రైస్ ను తక్కువగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ముగిసిన రాష్ట్రీయ ఏక్తా దివస్ - 2026 వేడుకలు - నల్గొండ జిల్లా బృందాన్ని అభినందించిన కలెక్టర్, ఎస్పీ, మహమ్మద్ అక్బర్ అలీ.నోడల్ ఆఫీసర్ నల్గొండ.



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలకు నోడల్ ఆఫీసర్ గా నియమించబడిన మహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ...నల్గొండ జిల్లా నుండి కలెక్టర్ లిచంద్రశేఖర్ లి, ఎస్పీ లిశరత్ చంద్ర పవార్ , మంత్రి లికోమటిరెడ్డి వెంకటరెడ్డి లి, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేల సూచనల మేరకు వివిధ రంగాల నుండి 15 మందిని ఎంపిక చేసి, నోడల్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో గుజరాత్ లో జరిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్ లో పాల్గొని, దేలశం నలుమూలల నుంచి వచ్చిన సాంస్కృతిక శకటాలను వీక్షించడం జరిగింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు, స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీ, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ బృందం తమ అమూల్యమైన సేవలను అందించారు. ఈ కార్యక్రమం కోసం జిల్లా నుంచి బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి తీసుకువెళ్లడం, టిఫిన్, బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వాటర్ వంటి సౌకర్యాలతో పాటు, రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రత్యేక ఆహ్వానితులకు వైద్య బృందాలను కూడా ఏర్పాటు చేసి తమ అమూల్యమైన పాత్రను పోషించారు. తమకు అప్పగించిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని వేడుకలలో విజయవంతంగా పాల్గొన్న ఈ 15 మంది బృందాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మరియు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ గారు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.

విదేశీ పౌరులకు వసతి కల్పించే ప్రతి ఒక్కరూ ఫార్మ్- ఆన్‌లైన్ నమోదు తప్పనిసరిగా చేయాలి. శరత్ చంద్ర పవార్ ఎస్పీ



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ భారతదేశానికి వచ్చే విదేశీ పౌరులకు వసతి కల్పించే హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, పీజీ వసతులు, హాస్టళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, హోమ్‌స్టేలు, ప్రైవేట్ ఇళ్ల యజమానులు తదితరులు ఇమ్మిగ్రేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సూచించారు. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, హైదరాబాద్ ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ప్రో) జారీ చేసిన పబ్లిక్ అడ్వైజరీ ప్రకారం విదేశీ పౌరుల రాకపోకలకు సంబంధించిన వివరాలను నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వసతి కల్పించే వారి చట్టబద్ధమైన బాధ్యత అని తెలిపారు.ఫార్మ్- నమోదు తప్పనిసరిఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025లోని సెక్షన్ 8 ప్రకారం విదేశీ పౌరులకు వసతి కల్పించే వ్యక్తులు, సంస్థలు వారి రాక, నిష్క్రమణ వివరాలను ఫార్మ్- (గతంలో ఫార్మ్- జ) ద్వారా ఆన్‌లైన్‌లో సంబంధిత అధికారులకు తెలియజేయాలి. ఈ నిబంధనలు రాజ× కార్డు కలిగిన విదేశీ పౌరులు, నేపాల్, భూటాన్ పౌరులతో సహా వర్తించే విదేశీ పౌరుల విషయంలో పాటించాల్సి ఉంటుందని సూచించారు. విదేశీ అతిథి వచ్చిన 24 గంటల్లోగా సంబంధిత వివరాలను నమోదు చేయాలని, నమోదు చేసిన రికార్డులను ఒక సంవత్సరం పాటు భద్రపరచాలని తెలిపారు.హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, అర్ బి వసతులు, పీజీలు, హాస్టళ్లు మాత్రమే కాకుండా విదేశీ అతిథులకు వసతి కల్పించే ప్రైవేట్ ఇళ్ల యజమానులు, హోమ్‌స్టే నిర్వాహకులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఇతర వసతి ప్రదాతలు కూడా తమకు వర్తించే నిబంధనలను తెలుసుకుని అమలు చేయాలని ఎస్పీ సూచించారు.ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి విదేశీ పౌరులకు వసతి కల్పించే వారు అధికారిక వెబ్‌సైట్ ప్లీజూం://అఅఎఱుఅ-టతీతీశ్.స్రశీజ.అఅ ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి. ముందుగా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, అవసరమైన వివరాలు సమర్పించి, సంబంధిత కార్యాలయం నుంచి లాగిన్ వివరాలు పొందిన అనంతరం విదేశీ అతిథుల వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయాలి. వసతి ప్రదాతలు తమకు వర్తించే మాడ్యూల్, అవసరమైన పత్రాలు, సమర్పణ విధానం గురించి అధికారిక పోర్టల్‌లోని సూచనలను అనుసరించాలని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు విదేశీ పౌరుల వివరాలను నిర్ణీత సమయంలో నమోదు చేయకపోవడం, చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ లేదా వీసా లేకుండా విదేశీయులకు వసతి కల్పించడం, నకిలీ ప్రయాణ పత్రాలను ఉపయోగించడం, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్రమంగా దేశంలో ఉండటం వంటి ఉల్లంఘనలకు సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం జరిమానాలు, క్రిమినల్ ప్రాసిక్యూషన్ లేదా ఇతర చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు కూడా తమకు వర్తించే ప్రత్యేక రిపోర్టింగ్ నిబంధనలను పాటించాలని సూచించారు.విదేశీ పౌరులు కూడా నిబంధనలు పాటించాలి భారతదేశంలో నివసిస్తున్న విదేశీ పౌరులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, వీసా కలిగి ఉండాలని, వీసా నిబంధనలకు అనుగుణంగా తమ నివాసాన్ని కొనసాగించాలని సూచించారు. నివాస చిరునామా మారినప్పుడు వర్తించే విధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, పాస్‌పోర్ట్ లేదా వీసా పోగొట్టుకున్న సందర్భంలో వెంటనే స్థానిక పోలీసులకు, ప్రో అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులు తమ వీసా నిబంధనలను పాటించడంతో పాటు విద్యాసంస్థ లేదా కోర్సు మార్పులకు సంబంధించిన వివరాలను అవసరమైన విధంగా అప్‌డేట్ చేయాలి. తప్పుడు పత్రాలను సమర్పించడం, వీసా గడువు దాటిన తర్వాత దేశంలో కొనసాగడం, అనుమతి లేని కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.విదేశీ పౌరులకు వసతి కల్పించే యజమానులు, నిర్వాహకులు ఈ నిబంధనలపై అవగాహన పెంచుకుని సకాలంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ కోరారు. చట్ట నిబంధనలను పాటించడం ద్వారా అనవసరమైన చట్టపరమైన ఇబ్బందులను నివారించుకోవచ్చని తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో విషాదం

డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) : కొండచరియలు విరిగిపడటంతో ఐదుగురు యాత్రికులు మృతి చెందిన ఘటన ఉత్తరాఖండ్‌లో జరిగింది. కొద్దిరోజులుగా ఉత్తరాఖండ్‌లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. యాత్రికులు కేథార్‌నాథ్‌కు వెళుతున్న క్రమంలో రుద్రప్రయాగ జిల్లాలో ఛౌకీ ఘటాలోని టార్సిల్ ప్రాంతం వద్ద రోడ్డుపై వెళుతున్న ఓ కారుపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. యాత్రికుల్లో ఒకరు గుజరాత్‌కు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనతో గుప్తకాశి-గౌరీకుండ్ గుండా కేదార్‌నాథ్ దామ్‌కు వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను ఆపేశారు. ఉత్తరాఖండ్‌లో వానలు కురుస్తుండటంతో అధికారులు ఆగష్టు 11 నుంచి ఆగష్టు 24 వరకు కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్ ను ప్రకటించారు. పోలీసులు మాట్లాడుతూ ... వర్షాల వేళ ... గుప్తకాశి-గౌరీకుండ్ గుండా కేదార్‌నాథ్ దామ్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అయితే.. కొన్ని జిల్లాలో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని, ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని కోరారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు.

మోడీపై నిప్పులు చెరిగిన నితీష్

పాట్నా : పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగ తీరుపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిప్పులు చెరిగారు. ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియాను 'అహంకారి' అని మోడీ విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మీడియాను కూడా నియంత్రిస్తోందని, టివిల్లో ప్రతిపక్షాల గొంతులను వినిపించడానికి లేదా వార్తా పత్రికల్లో ప్రతిపక్షాల మాటలను ముద్రించడానికి కూడా అనుమతించడం లేదని ఆయన విమర్శించారు. మీడియాలో ప్రస్తుతం ఒక వైపు వార్తలు మాత్రమే వస్తున్నాయన్నారు.పురాతన కాలం నుండి అనేక వ్యాధులను నయం చేయడానికి దీనిని ఉపయోగిస్తున్నారు. రావి చెట్టు ఆకులు మన మొత్తం శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. రావి ఆకులను మీరు ఎలా తీసుకోవాలి..దాని ప్రయోజనాలు ఏమిటి ఇక్కడ తెలుసుకుందాం. రావి ఆకుల్లోని పోషకాల గురించి చెప్పాలంటే, ఇందులో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ప్రొటీన్ ఫైబర్ వంటి అనేక గుణాలు ఉన్నాయి. అంతే కాదు, రావి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ బయోటిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి అనేక వ్యాధులను దూరం చేస్తాయి.1. మీరు ప్రతి రోజూ ఉదయం లేత ఆకుల రసాన్ని తాగితే, అది మీ ఊపిరితిత్తులను నిర్విషీకరణ చేస్తుంది. ఊపిరితిత్తులలో వాపు సమస్యలు, శ్వాస సమస్యలు ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఊపిరితిత్తుల సమస్యలకు ఇది దివ్యౌషధం.2. రావి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. కాబట్టి సీజనల్ వ్యాధులతో బాధపడేవారు దీని రసాన్ని తీసుకోవాలి. జలుబు, దగ్గుతో బాధపడేవారు రోజూ పూలు, ఆకుల రసాన్ని తాగాలి.3. ఆకుల రసాన్ని తాగడం వల్ల జీర్ణ సమస్య తొలగిపోతుంది. మీరు డయేరియాతో బాధపడుతున్నట్లయితే, దాని రసం తాగడం వల్ల మీ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో బిజెపిని తుదముట్టిస్తామని నితీష్ కుమార్ ప్రకటించారు. 'బీహార్‌లో బిజెపికి అంతం తప్పదని వారు భయాందోళనల్లో ఉన్నారు. పాట్నా నుంచే ప్రతిపక్షాల ఐక్యత మొదలైంది. మా ఐక్యత వారికి ఇబ్బందిగా మారింది' అని నితీష్ అన్నారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇచ్చివుంటే మరింత అభివృద్ధి సాధించివుండేదని పునరుద్ఘాటించారు.

మణిపూర్ మండుతుంటే..ప్రధాని జోకులా?

న్యూఢిల్లీ: నెలల తరబడి మణిపూర్ మండుతుంటే ఈ అంశంపై చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ప్రధాని హౌదాకు ఇది తగదన్నారు. శుక్రవారం నాడిక్కడ ఎఐసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మణిపూర్‌లో భరత మాతను ప్రధాని మోడీ, హౌంమంత్రి అమిత్ షాలే హత్య చేశారన్న తన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు. "పార్లమెంటులో ప్రధానమంత్రి 2ణ13 గంటల సేపు ఇచ్చిన సమాధానంలో . మణిపూర్‌పై రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడారు. రాష్ట్రాన్ని, అక్కడి మహిళలను ప్రధాని "ఎగతాళి" చేశారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసిరారు. ఇది ఆయనకు తగదు" అని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్చార్చే ప్రయత్నం చేయలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బిజెపి తనను విమర్శించిందని అన్నారు.మొదటిసారిగా, భరత మాత అనే పదాన్ని పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఇది దేశాన్ని అవమానించడమే. నేను చెప్పింది తప్పా? ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా, ఆప్యాయతతో జీవించే భారతదేశ ఆలోచన అయిన భరత మాత మణిపూర్‌లో హత్యకు గురైంది, ఇది వాస్తవం" అని రాహుల్ గాంధీ అన్నారు. తాను గత 19 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. అన్ని రాష్ట్రాలకు వెళ్లాను. కానీ మణిపూర్‌లో చూసిన వాటిని ఎక్కడా చూడలేదన్నారు. మెయితీ ప్రాంతానికి మేము వెళ్లినప్పుడు, మా భద్రతావలయంలో కుకీ తెగకు చెందినవారు ఎవరూ లేకుండా చూడాలని చెప్పారని, కుకీ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ నాయకుడు చెప్పారు. మణిపూర్‌ను కుకీ, మెయితీగా విభజించారు. మీడియాను వారు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారు. రాజ్యసభ, లోక్‌సభ టివిని కూడా వారే నియంత్రిస్తున్నారని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీపీ డా. ఎం. రమేష్ సమీక్ష.. సున్నం చెరువు, తమ్మిడికుంట చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన



సైబరాబాద్ తెలుగు కె న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నం చెరువు, తమ్మిడికుంట చెరువులను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర ముందస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, మాదాపూర్ డివిజన్ ఏసీపీ సీహెచ్. శ్రీధర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్‌తో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

షా ఆరోపణలకు కౌంటర్

న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలకే కాదు.. మిత్ర పక్షాల సభ్యులకూ తగిన గౌరవం దక్కటం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణలు, కౌంటర్లు వచ్చినా వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతున్నది. ఇందుకు రాజ్యసభలో చోటు చేసుకున్న ఒక ఘటనే నిదర్శనం. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే)లో భాగస్వామి అయిన మిజో నేషనల్ ఫ్రంట్ ఎం.పీ కె వన్‌లాల్వేనా రాజ్యసభలో మాట్లాడుతూ.. మణిపూర్‌లోని గిరిజనులను మయన్మార్‌లు అని పిలవడం తప్పు అని నొక్కిచెప్పడానికి ప్రయత్నించారు. అయితే, వెంటనే ఆయన మైక్ కట్ అయింది. మణిపూర్‌లో జరిగిన హింసాకాండ నేపథ్యంలో మయన్మార్ నుంచి వలసలను ప్రస్తావిస్తూ కేంద్ర హౌం మంత్రి అమిత్ షా రెండు రోజుల క్రితం ఒక ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై మిజోరాం నుంచి ఏకైక రాజ్యసభ ఎం.పీ అయిన వన్‌లాల్వేనా స్పందించటం.. ఆ తర్వాత మైక్ కట్ కావటం గమనార్హం. గురువారం రాజ్యసభలో ప్రతిపక్షాలు మణిపూర్‌లో పరిస్థితిపై రూల్ 167 (ప్రజా ప్రయోజనాల అంశంపై చర్చ) కింద చర్చకు డిమాండ్ చేశాయి. అయితే, రాజ్యసభ చైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖర్ మాత్రం కార్యకలాపాలను వాయిదా వేశారు. అలాగే, వన్‌లాల్వేనా ప్రసంగాన్ని రికార్డ్ చేయవద్దని ఆదేశించారు. ఇటు మిజో నేషనల్ ఫ్రంట్ ఎంపీకి ప్రతిపక్షాలు మద్దతు తెలిపాయి. మరికొందరు నినాదాలు చేస్తూ సభ వెల్‌లోకి వెళ్లారు.

'అయోధ్య'లో అవకతవకలు

గుర్తించిన కాగ్ నివేదిక

న్యూఢిల్లీ : స్వదేశ్ దర్శన్ పథకం కింద కేంద్రం అయోధ్య అభివృద్ధి ప్రణాళిక అమలులో అవకతవకలు జరిగినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదించింది. అక్రమాలలో కాంట్రాక్టర్లకు ప్రయోజనాలు ఉన్నాయని ఒక ఆంగ్ల దినపత్రిక వివరించింది. కాగ్ జనవరి 2015 నుంచి మార్చి 2022 మధ్య స్వదేశ్ దర్శన్ స్కీమ్‌ను ఆడిట్ చేసింది. ఆడిట్ నివేదిక బుధవారం పార్లమెంటులో సమర్పించబడింది. అలాగే, ఆరు రాష్ట్రాల్లోని ఆరు ప్రాజెక్ట్‌లు లేదా సర్క్యూట్‌లలో కాంట్రాక్టర్లకు రూ. 19.73 కోట్ల అనధికారిక ప్రయోజనాలు చేకూర్చినట్లు నివేదిక పేర్కొనటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయోధ్య ప్రాజెక్టుకు సంబంధించిన అనవసర ప్రయోజనాలపై కాగ్ నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాజ్‌కీయ నిర్మాణ్ నిగమ్ అమలు చేసే ఏజెన్సీ ద్వారా నిమగమైన కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ ధర రూ. 62.17 కోట్లలో ఐదు శాతం (రూ.3.11 కోట్లు) చొప్పున పనితీరు హామీని సమర్పించాల్సి ఉంటుంది. అయితే, కాంట్రాక్టర్ దాని రెన్యువల్ సమయంలో (సెప్టెంబర్ 2021) తక్కువ మొత్తంలో (అంటే రూ. 1.86 కోట్లు మాత్రమే) పనితీరు హామీని సమర్పించారు. ఇందుకు పని 14 లాట్‌లుగా సమాన సైజులుగా విభజించబడింది. వివిధ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించబడ్డాయి. అయినప్పటికీ, కాంట్రాక్టర్లు అందించే ఆర్థిక బిడ్‌లు లేదా రేట్లను తులనాత్మక విశ్లేషణ చేయడంలో ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ (ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్) తగిన జాగ్రత్తలు తీసుకోలేదు.

కొమ్మెరలో గౌడలకు కాటమయ్య రక్షా కవచం పంపిణీ



మంచిర్యాల జిల్లా చెన్నూర్ నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. కొమ్మెర: గౌడ కుల వృత్తిదారుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షా కవచం కార్యక్రమంలో భాగంగా కొమ్మెర గ్రామంలో రక్షణ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ట్రైనర్ అంజి గౌడ్, ఎక్సైజ్ సీఐతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌడ వృత్తిదారులకు రక్షణ పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గౌడ కుల వృత్తిదారుల సంక్షేమం, భద్రతకు కాటమయ్య రక్షా కవచం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్మెర గ్రామానికి చెందిన గౌడ కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ మంచిర్యాల జిల్లా సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు

మంచిర్యాల జిల్లా నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈరోజు శ్రీరాంపూర్ లోని ఆర్కే-6 కొత్త రోడ్డు ఏరియాలో ఉన్న స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లిసంగతి తిరుపతి రెడ్డి సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కోల్ బెల్ట్ సెక్రెటరీలిమాట్లాడుతూ శ్రీరాంపూర్ లో కొమరక్క, సారక్క, ముక్కెర లచ్చన్న రెడపాక నారాయణ, పులి. శ్రీనివాసులు. విప్లవ ఉద్యమంలో అమరులయ్యారు. అన్నారు భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం కార్మిక రాజ్యం కోసం సాగిన విప్లవోద్యమం లో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించడం జరిగింది. విప్లవ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అన్నలకు అందరికీ జోహార్లు అర్పించారు. అమరవీరులకు జోహార్లు అర్పించడం అంటే అమరులైన అన్నల బాటలో ప్రయాణించడమే విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడు మాత్రమే అమరులకు నిజమైన నివాళి అర్పించడం అన్నారు. దోపిడి, పీడన లేని నూతన సమాజం కోసం అమరవీరులు చూపిన పోరాట మార్గంలో పీడిత, తాడిత ప్రజానీకం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం అరుణోదయ కళాకారులు అమరవీరుల పాటలతో పోరెత్తించారు. ఈ కార్యక్రమంలో డి. బ్రహ్మానందం (రాజజఔఖ-×ఖీఖ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర నాయకులు ం శేఖర్, మల్లన్న,అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. జ్యోతి (్రాఔ) ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకుల అనిత,+హాదీఖూా - ్రాజజఔఖ డివిజన్ నాయకులు భీముని పోషం, శంకరి సత్యం, రాజు, కిరణ్, ఈశ్వర్, పైడి రాజు, కృష్ణ, శ్రీను, రాజయ్య, లలిత, తిరుపతమ్మ, ముత్తక్క, ఆర్తి,



సుజాత, హంస, రాజేశ్వరి, గౌరమ్మ, బూదమ్మ, బంగారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించడమే బాలవికాస సంస్థ లక్ష్యం

బాలవికాస వాటర్ ప్లాంట్ సిద్దిపేట జోన్ సమైక్య జోనల్ సమావేశం

ముఖ్యఅతిథిగా బాలవికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడమ్ లింగమూర్తి



హుస్నాబాద్ నవంబర్ 04 (తెలుగు కే 24 న్యూస్) బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమైక్య జోనల్ సమావేశం సిద్దిపేట లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశంలో 55 గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు బాలవికాస సంస్థ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజల భాగస్వామ్యంతో బాలవికాస సంస్థ మరింత విస్తృతంగా సేవలను అందించేందుకు కృషి చేస్తుందని కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు.ఈ సమావేశంలోజోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి లక్ష్మీనారాయణ సిద్దిరాములు ఐలేని మల్లికార్జున్ రెడ్డి బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్, , డైరెక్టర్లు, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ కోదండరాం లు బచ్చన్నపేట మండలం , కొన్నే కు రాక

జనగామ నియోజకవర్గం తెలుగు.కే.న్యూస్, (4నవంబర్) చేర్యాల :- జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి తెలంగాణ ఉద్యమకారుడు పి ఎసీ ఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించడానికి నేడు 05.11.2026 (గురువారం) రోజు ఉదయం 10 గంటలకు ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, డాక్టర్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం , విచ్చేస్తున్నారు. జాతీయ మాల మహానాడు నాయకులు (గురువారం) నేడే ఉదయము 9:30 గంటలకు రావలసిందిగాజాతీయ మాల మహానాడురాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఒక ప్రకటన లోకోరారు.

సింగరేణి ఉద్యోగం పేరుతో రూ.18 లక్షల టోకరా

ఉద్యోగం ఇప్పిస్తామంటూ నమ్మించి నగదు వసూలు.. ముగ్గురిపై కేసు నమోదు



జైపూర్: నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. సింగరేణి సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ నిరుద్యోగిని నమ్మించి రూ.18 లక్షలు వసూలు చేసి మోసగించిన ఘటన జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఈ వ్యవహారంలో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన పేరెల్లి పోచన్న కుమారుడు అప్పన్న సింగరేణి సంస్థలో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో ఎల్ల భీమయ్య, ఎల్ల రంజిత్‌రెడ్డి, సలీం అనే వ్యక్తులు ఆయనకు పరిచయమయ్యారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం ఇప్పించే పరిచయాలు తమకు ఉన్నాయని, ఉద్యోగం ఖాయంగా ఇప్పిస్తామని నమ్మబలికినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.వారి మాటలు నమ్మిన అప్పన్న వివిధ విడతల్లో మొత్తం రూ.18 లక్షల నగదును వారికి అందజేసినట్లు ఫిర్యాదులో వివరించాడు. అయితే నగదు తీసుకున్న తర్వాత ఉద్యోగం ఇప్పించకుండా నిందితులు కాలయాపన చేస్తూ వచ్చారని ఆరోపించాడు. ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు జైపూర్ పోలీసులను ఆశ్రయించాడు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఎల్ల భీమయ్య, ఎల్ల రంజిత్‌రెడ్డి, సలీంలపై ఐపీసీ సెక్షన్ 420 కింద కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో నగదు లావాదేవీలు, ఉద్యోగం ఇప్పిస్తామంటూ చేసిన హామీలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉద్యోగాల పేరుతో అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి పెద్ద మొత్తంలో నగదు చెల్లించి మోసపోవద్దని పలువురు సూచిస్తున్నారు.

ఎల్ నినో వంటి సంక్లిష్ట పరిస్థితులలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

గుత్తా సుఖేందర్ రెడ్డి. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ .



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి. బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఎల్ నినో పై శ్రీనివాస గార్డెన్లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎల్ నినో వల్ల తాగునీరు,వ్యవసాయం, విద్యుత్తు, పశుసంపద, భూగర్భ జలాలు, ఆహారం,కూలీలకు ఉపాధి వంటి విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ,అధికారులందరూ వారి శాఖలపై పూర్తి పట్టు కలిగి ఉండి ప్రజలకు మేలు చేసేలా చూడాలన్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించడం ద్వారా రైతులకు ఆదాయం వచ్చే పంటలు వేసుకునేలా చూడాలని, విద్యుత్తు,నీటిని పొదుపుగా వాడుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.మరసు తుఫాను నేపథ్యంలో ప్రస్తుతం కళ్ళాలలో ఉన్న ధాన్యం తడిచిపోకుండా వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. వచ్చే సీజన్లలో రైతులు సన్నధాన్యాన్ని పండించే లా చైతన్యం చేయాలని, అలాగే రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసి సన్న ధాన్యం సరఫరా చేసే విధంగా ప్రోత్సహించాలని, రైస్ మిల్లర్ల సమస్యను తాను కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. వివిజి రామ్ జి కింద గ్రామాలలో రహదారులు, మట్టి రోడ్ల పనులు, రహదారులకు ఇరువైపులా కంపచెట్లను తొలగించే కార్యక్రమాలను చేపట్టాలని, తాగునీటి విషయంలో గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించాలని, పసుగ్రాస కొరత లేకుండా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని, ప్రస్తుతం ఉన్న పశుగ్రాసాన్ని జాగ్రత్తగా వాడడంతో పాటు, భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా చూడాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోనే ఉండి నీటి వృధాను అరికట్టడమే కాకుండా, నీరు పొదుపుగా వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

తుపాకీ కంటే పెన్నే శక్తివంతమైన ఆయుధం..

విద్యతోనే సమాజంలో మార్పుదండారి ధర్బార్‌లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపు



మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం: కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పల వాగు ప్రాంతంలో గిరిజన ఆదివాసీల సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన దండారి ధర్బార్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, దేవాపూర్ ఆదానీ సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. గతంలో ఆదివాసీ బిడ్డలు తమ హక్కుల సాధన కోసం తుపాకీని నమ్మి పోరాటాలు చేసిన సందర్భాలను మనమంతా చూశామని అన్నారు. అయితే నేడు ప్రతి ఒక్కరికీ చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నానని, తుపాకీ కంటే శక్తివంతమైన ఆయుధం పెన్ను మాత్రమేనని పేర్కొన్నారు.హింసతో కాకుండా విద్యతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. తుపాకీ పట్టే చేతుల్లో పెన్ను ఉండాలని, పోరాట బాట నుంచి ప్రగతి బాట వైపు అడుగులు వేయాలని ఆదివాసీ యువతకు పిలుపునిచ్చారు. చదువే నిజమైన ఆయుధమని, విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అన్నారు. భగవంతుడు, ఆదివాసీ దేవతలు ప్రతి కుటుంబాన్ని చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

జైపూర్ మండలంలో తీవ్ర విషాదం : మద్యం వ్యసనానికి బలై వ్యక్తి ఆత్మహత్య

మంచిర్యాల జిల్లా,



జైపూర్: నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. జైపూర్. మండలంలోని క్రిష్టాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల రాకేశ్ (30) అనే వ్యక్తి తీవ్రమైన మద్యం వ్యసనంతో ప్రాణాలు కోల్పోయాడు. రాకేశ్ గత కొంతకాలంగా విపరీతంగా మద్యం సేవిస్తుండటంతో అతని ఆరోగ్యం క్షీణించింది. సంఘటన వివరాలు:నవంబర్ 4వ తేదీ ఉదయం సుమారు 11:30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాకేశ్ పురుగుల మందు తాగాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతని బావ అవినాశ్‌కు సమాచారం అందించారు. అతను రాగానే రాకేశ్‌ను ప్రైవేట్ ఆటోలో చికిత్స నిమిత్తం మంచిర్యాలకు తరలిస్తుండగా, మందమరి రోడ్డు సర్కిల్ వద్దకు వచ్చేసరికి 108 అంబులెన్స్ అక్కడికి చేరుకుంది. అంబులెన్స్‌లోకి ఎక్కించే క్రమంలో పరిశీలించగా రాకేశ్ అప్పటికే మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది నిర్ధారించారు. జీవితంపై విరక్తి చెంది రాకేశ్ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని, తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య సముద్రాల లావణ్య జైపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న జైపూర్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

శబరిమలైకు ఆర్మూర్ అయ్యప్ప స్వాముల పాదయాత్ర ప్రారంభం

గురుస్వాముల ఆశీస్సులతో

మణికంఠ సేవాసమితి ఆధ్వర్యంలో యాత్రకు శ్రీకారం



నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, నవంబర్ 04, తెలుగు కే న్యూస్ ప్రతినిధి: ఆర్మూర్ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రను పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పాదయాత్రగా బయలుదేరారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి శబరిమలై వరకు ఈ పాదయాత్ర ప్రారంభమైంది. బారడి గంగమోహన్ గురుస్వామి, భీంగల్ గోవర్ధన్ గురుస్వామి, రాజన్న గురుస్వామి, శ్రీ నాగేష్ శర్మ గురుస్వాముల ఆశీస్సులతో మణికంఠ సేవాసమితి ఆధ్వర్యంలో ఈ యాత్రకు శ్రీకారం చుట్టారు. పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములందరి శబరిమలై యాత్ర విజయవంతంగా, సుఖసంతోషాలతో సఫలీకృతం కావాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మణికంఠ సేవాసమితి అధ్యక్షులు చేపూర్ ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి కత్రాజీ ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు కౌటిక విజయ్, కోశాధికారి సురేష్ చారి, సలహాదారులు శ్రీహరి, ప్రచార కార్యదర్శి గటడి గంగమోహన్, కార్యవర్గ సభ్యులు కర్త నవీన్ పాల్గొన్నారు.అలాగే దత్తాత్రేయ గురుస్వామి, మీసాల రాజేశ్వర్ గురుస్వామి, కృష్ణ గౌడ్ గురుస్వామి, ఒడ్డెన్న గురుస్వామి,నందు గురుస్వామి, రమేష్ గురుస్వామితో పాటు పలువురు అయ్యప్ప గురుస్వాములు, భక్తులు పాల్గొని పాదయాత్ర స్వాములకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్‌టీఏ చలాన్ పేరుతో ఫైల్.. రూ.5 లక్షలు మాయం!

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓ కొండ చంద్రశేఖర్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, నవంబర్ 04, తెలుగు కే న్యూస్ ప్రతినిధి: ఆర్‌టీఏ చలాన్ పేరుతో వచ్చిన ూూఖ ఫైల్‌ను ఓపెన్ చేసిన ఓ వ్యక్తి సుమారు రూ.5 లక్షలు పోగొట్టుకున్న ఘటన ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆలూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి నిన్న మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో తన మొబైల్‌కు ఆర్‌టీఏ చలాన్ పేరుతో ూూఖ ఫైల్ వచ్చింది. తన మోటార్ సైకిల్‌కు ఎన్ని చలాన్లు పడ్డాయో తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఆ ఫైల్‌ను ఓపెన్ చేశాడు.కొంతసేపటి తర్వాత అతని బ్యాంకు ఖాతా నుంచి విడతల వారీగా డబ్బులు బదిలీ అవుతున్నట్లు మొబైల్‌కు సందేశాలు రావడంతో బాధితుడు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యాడు. వెంటనే సంబంధిత బ్యాంకుకు వెళ్లి విచారించగా, అప్పటికే తన ఖాతాలోని దాదాపు రూ.5 లక్షలు ఖాళీ అయినట్లు గుర్తించాడు. దీంతో తాను సైబర్ మోసానికి గురైనట్లు తెలుసుకుని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, సైబర్ క్రైమ్ అధికారిక వెబ్‌సైట్ లో వివరాలు నమోదు చేయించి కేసు నమోదు చేశారు.

టైగర్ నల్లా నరసింహులు స్ఫూర్తితో బి.సి వాటా సాధిద్దాం





మంచిర్యాల జిల్లా నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. పోరాటమే జీవితంగా సాగిన ప్రజా యోధుడు అణచివేతపై తిరుగుబాటు చేసిన తెలంగాణ విప్లవ సింహం నల్లా నర్సింహులు నేటి బి.సి ఉద్యమాలకు స్ఫూర్తిగా మారాల్సిన అవసరముంది. చరిత్ర అనేది కేవలం రాజులు, రాజ్యాలు, అధికార పీఠాల కథ కాదు. అన్యాయాన్ని ఎదిరించి, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం తమ జీవితాలనే పోరాట బాటలో అంకితం చేసిన సామాన్యుల అసామాన్య చరిత్ర కూడా ఉంది. అలాంటి పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన పేరు నల్లా నరసింహులు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో ఆయన ఒక ధైర్యానికి ప్రతీక. నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన తెగువకు నిదర్శనం. పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పోరాట యోధుడు.పేదరికం నుంచి పోరాట పంథా వరకు...1926 అక్టోబర్ 2న అప్పటి జనగామ తాలూకాలోని కడవెండి గ్రామంలో నల్లా లచ్చయ్య, లచ్చమ్మ దంపతులకు జన్మించిన నల్లా నరసింహులు నిరుపేద పద్మశాలి చేనేత కుటుంబం ఆయనది. ఏడవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నప్పటికీ, జీవిత పాఠాలు ఆయనకు సమాజాన్ని చదివే విజ్ఞానాన్ని అందించాయి.ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతోంది. దేశ్‌ముఖ్‌లు, జమీందార్లు, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీ, రజాకార్ల దౌర్జన్యాలు పేద ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. కడవెండి గ్రామం కూడా విసునూరు దేశ్‌ముఖ్ ఆధిపత్యంలో అణచివేతకు గురవుతోంది. తన కళ్లముందు పేదలపై జరుగుతున్న అన్యాయాలు, తన కుటుంబం ఎదుర్కొన్న కష్టాలు, ముఖ్యంగా తండ్రి భూస్వామ్య దౌర్జన్యాలకు బలికావడం ఆయనలో తిరుగుబాటు స్ఫూర్తిని రగిలించాయి. అప్పటివరకు సామాన్య చేనేత కార్మికుడిగా ఉన్న నరసింహులు, అన్యాయాన్ని ప్రశ్నించే ప్రజా ఉద్యమకారుడిగా మారారు.ఆంధ్ర మహాసభతో నల్లా నరసింహులు ఉద్యమ ప్రసా నంతెలంగాణ ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యం పెంపొందించడంలో ఆంధ్ర మహాసభ కీలక పాత్ర పోషించింది. భువనగిరిలో జరిగిన పదకొండవ ఆంధ్ర మహాసభ ప్రభావంతో నరసింహులు ప్రజా ఉద్యమంలో మరింత చురుకుగా పాల్గొన్నారు. గ్రామగ్రామాన ప్రజలను సంఘటితం చేయడం, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా చైతన్యం కల్పించడం, భూస్వాముల దౌర్జన్యాలను ప్రశ్నించడం ఆయన ఉద్యమ జీవితంలో ప్రధాన భాగాలయ్యాయి. తన జీవిత సహచరి వజ్రమ్మను కూడా ఉద్యమంలో భాగస్వామిని చేశారు. కుటుంబ బంధాలకంటే ప్రజా విముక్తి లక్ష్యమే గొప్పదని భావించి, ఇద్దరూ అజ్ఞాత జీవితాన్ని ఎంచుకున్నారు. గ్రామ దళాల నిర్మాణం, ప్రజలకు శిక్షణ, మహిళల్లో పోరాట చైతన్యం పెంపొందించడం వంటి కార్యక్రమాల్లో నరసింహులు కీలక పాత్ర పోషించారు.

బెల్లంపల్లి నియోజకవర్గం



బెల్లంపల్లి పట్టణ స్టేషన్ రోడ్ కాలనీ కి చెందిన సీనియర్ జర్నలిస్టు నగరం నిరంజన్ గారి అమ్మగారు కీర్తిశేషులు నగర మదనమ్మ గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమనికి హాజరై నివాళులు అర్పించిన దీ=ూ పార్టీ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ గారు

అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శనకు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశంసలు

మంచిర్యాల జిల్లా నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. అంబేడ్కర్ పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం నాటకాన్ని మరిన్ని ప్రాంతాల్లో ప్రదర్శించేందుకు సహకారం అందిస్తాం హైదరాబాద్‌డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.రవీంద్రభారతిలో బుధవారం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 'సంఘం శరణం గచ్ఛామి' పేరుతో అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ మల్లు రవి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులు హాజరై నాటకాన్ని వీక్షించారు. అంబేడ్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచన, దేశానికి ఆయన చేసిన సేవలను దృశ్యకావ్యంలా ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. అంబేడ్కర్ కృషిని కేవలం రిజర్వేషన్లకే పరిమితం చేయకూడదని, అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తించాలని అన్నారు. తీవ్రమైన వివక్షను ఎదుర్కొన్నప్పటికీ అంబేడ్కర్ వెనుకడుగు వేయకుండా సమాజం కోసం పోరాడారని కొనియాడారు. మహాత్మా గాంధీ వంటి ప్రముఖులతోనూ తన సిద్ధాంతాల



కోసం చర్చించి, తన ప్రజల హక్కుల కోసం నిలబడిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని అన్నారు.

వధూవరులకు పసుపు కుంకుమ, తాళిబొట్టు అందజేసి ఆశీర్వదించిన

కాబోయే సర్పంచ్ చిన్నపురెడ్డి



సిద్ధవటం తెలుగు ఖ న్యూస్ నవంబర్ 4 ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ రాజంపేట ఇంచార్జి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో టక్కోలు మాలవాడకు చెందిన వధూవరులు వెంకటేశ్, లక్ష్మీదేవి వివాహానికి సంబంధించిన శుభలేఖను బంధువులు అందజేసి ఆశీర్వాదాలు తీసుకునేందుకు కాబోయే సర్పంచ్ చిన్నపురెడ్డి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కాబోయే సర్పంచ్ చిన్నపురెడ్డి వధూవరుల కోసం పసుపు, కుంకుమ, తాళిబొట్టును బహూకరించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరుల జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండాలని చిన్నపురెడ్డి ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లొ పార్లిమెంట్ ఉపాధ్యక్షులు నాగమని రెడ్డి, చిన్నప రెడ్డి, వద్దు వరులను తరుపున బంధువులు తిరుపతి, సుబ్బమ్మ, ఎల్లయ్య, టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

యాదమరి మండలంలో నేడు ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్...

పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి!



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం.యాదమరి:మండలం నవంబర్ బర్ 4 తెలుగు కె న్యూస్ యాదమరి, మండలంలో జరగ బోవు ఎంపీటీసీ మూడు సెగ్మెంట్లో ఎలక్షన్ మాదిరెడ్డిపల్లి మరియు సిద్ధారెడ్డిపల్లి మండల ప్రాదేశిక నియోజకవర్గ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన రెండవ సాధారణ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 11 పోలింగ్ కేంద్రాలకు గాను, ఒక్కో కేంద్రానికి 7 మంది చొప్పున మొత్తం 77 మంది పోలింగ్ సిబ్బందిని రంగంలోకి దించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పంపిణీ కేంద్రం నుండి పోలీస్ బందోబస్తు మధ్య సిబ్బంది రెండు బస్సులలో ఆయా పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా చేరుకున్నారు.రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఓటర్ల సౌకర్యార్థం అన్ని కేంద్రాలలో షామియానాలు, బారికేడ్లు, తాగునీరు మరియు మరుగుదొడ్ల వసతులు కల్పించారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఎన్నికల సరళిని పరిశీలించడానికి సూక్ష్మ పరిశీలకులను మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించారు. కాబట్టి ఓటర్లు ఎవరికీ భయపడకుండా, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా మరియు నిర్భయంగా వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. లక్ష్మీనారాయణ కోరారు.

ఘనంగా మాజీ వార్డ్ మెంబర్

కనక మామిడి వెంకటేశ్ గౌడ్ జన్మదిన వేడుకలు..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. హఫీజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ కనకమామిడి వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రాత్రి ఎ.శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటేష్ గౌడ్ ను శాలువాలతో సత్కరించి హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కే శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్ ,బాబుగౌడ్ ,నవీన్ గౌడ్ కార్తీక్ గౌడ్ ,శరత్, విక్కీ తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (4 నవంబర్), చేర్యాల:- కొమురవెల్లి: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోళ్లు చేపట్టా లని కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు.కొమురవెల్లి మండల పరిధిలోని మర్రి ముస్త్యాల, గౌరయపల్లి, కొమురవెల్లి, రాంసాగర్, అయినా పూర్, గురువన్నపేట, కిష్టంపేట, ""చేర్యాల మండలా""ల పరిధిలోని శభాష్ గూడెం, నాగపురి, పెదరాజపేట, పోతిరెడ్డిపల్లి, వేచరేణి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం చేర్యాల ""వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి"" ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ""ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర""కు కొనుగోలు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ధాన్యం తూకం, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అన్నారు.

నీటి పొదుపు పై విద్యార్థులకు అవగాహన

సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి గుర్రప్ప



సిద్ధవటం తెలుగు కే న్యూస్ , నవంబర్, 4 సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థి, విద్యార్థినిలకు నీది వనరుల సంరక్షణ, పొదుపు, నీటి ఆవశ్యకతను అవగాహన కల్పించామని సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి గుర్రప్ప తెలిపారు ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ కడప, జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి బాలరాజు ఆదేశాల మేరకు గత నాలుగు రోజులుగా బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించామని మంగళవారం శ్రీ నలంద స్కూల్ విద్యార్థులకు సాహెబ్ బావి రాస్తా సమీపానగల చ చెక్ డ్యాం, ఇంకుడు గుంతలను విద్యార్థులకు చూపించి నీటి వనరుల సంరక్షణ, పొదుపు మరియు నీటి ఆవశ్యకతను తెలిపి పర్యావరణ ప్రతిజ్ఞ చేపించామన్నారు బుధవారం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కపర్దీశ్వర కోల సమీపంలోని సుస్థిర ఆహార వ్యవస్థల పైన విద్యార్థులకు అవగాహన కల్పించి విత్తన బంతులను చలించామన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో డి గుర్రప్ప, డిప్యూటీ రేంజర్, మక్తర్ భాష, సెక్షన్ ఆఫీసర్ సురేష్ బాబు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు

అక్రమ మద్యం విక్రయాలు చేపడితే చర్యలు తప్పవు

డిప్యూటీ కమిషనర్ జయరాజు



సిద్ధవటం, తెలుగు కే న్యూస్ నవంబర్ 4 స్థానిక సంస్థలు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అక్రమమద్యం విక్రయాలు చేపడితే కఠినమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ హెచ్చరించారు మండల కేంద్రమైన సిద్ధవటం, లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఆయన బుధవారం మాట్లాడుతూ ఎక్సైజ్ పరిధిలోని, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో జరుగుతున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో అక్రమ మద్యం విక్రయాలు చేపడితే ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ సోమయ్య, సీఐ రాజశేఖర్, ఎస్సై నారాయణ సిబ్బంది పాల్గొన్నారు

మురుగునీరుతో ప్రజల ఇబ్బందులు



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ మనసురాబాద్ డివిజన్ పరిధిలో గల మనసురాబాద్ నుండి ఆటోనగర్ వెళ్లే దారిలో కేబీఆర్ కన్వెన్షన్ దగ్గర శైలజ పూరి కాలనీలో కొన్ని నెలలుగా డ్రైనేజీ పొంగడం ద్వారా రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు వాహనదారులు పలుమార్లు కిందపడి గాయాల పాలవడం జరిగింది ఆ రహదారి వెంట స్కూలుకు నడిచి వెళ్లే విద్యార్థులకు తీవ్రమైన అసౌకర్యం కలగడం వాహనాలతోటి ఇబ్బంది జరగడం ఇక్కడి ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతుండటం పలుమార్లు సంబంధిత అధికారులకు ఈ సమస్యనుతీసుకువెళ్లిన సంబంధిత అధికారులు పరిష్కరించకపోవడం ద్వారా ఈ చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది ఇప్పటికైనా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని లేనియెడల జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పలు కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు ఈ కార్యక్రమంలో కోనేటి నరసింహ ఉండ్రాతి రవి మంద సాత్విక గుణగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

కామ్రేడ్ బేంబటి దేవన్న చిరస్మరణీయుడు

ఎ. లాల్ కుమార్

సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

లక్షెట్టిపేట మండలం చందరం గ్రామంలో మీ గ్రామ సీనియర్ నాయకులు దేవసహాయం జెండా ఆవిష్కరణ.



మంచిర్యాల జిల్లా నవంబర్ 4 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. అనంతరం దేవన్న స్తూపం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ.లాల్ కుమార్..... మాట్లాడుతూ,..... "కామ్రేడ్ బెంబటి దేవన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పీడిత ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్త సారా వ్యతిరేక ఉద్యమం, జీతగాండ్ల సమ్మె, కూలీ రేట్ల పెంపు తదితర పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని గుర్తుచేశారు. గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, శ్రామిక ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారి హక్కుల కోసం పోరాటాల్లో భాగస్వామిగా నిలిచారని పేర్కొన్నారు.వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామాజిక మార్పుకే ప్రాధాన్యతనిస్తూ, విప్లవోద్యమ భావజాలం పట్ల అంకితభావంతో పనిచేసినదేవన్న జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజా ఉద్యమాల పట్ల ఆయన చూపిన నిబద్ధత, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.కామ్రేడ్ దేవన్న ఆశయాలను కొనసాగిస్తూ దోపిడీ, పీడన, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని....." పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ూ×ఖమీ నాయకులు దేవసహాయం, పౌలు, లక్ష్మి, శారద, స్వాతి, కిషన్, ప్రసాద్, రాజమౌగిలి తదితరులు పాల్గొన్నారు.

..ఇట్లు.. దొండ ప్రభాకర్

సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ లక్షెట్టిపేట ఏరియా కార్యదర్శి.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీపీ డా. ఎం. రమేష్ సమీక్ష..

సున్నం చెరువు, తమ్మిడికుంట చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన



సైబరాబాద్ తెలుగు కె న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నం చెరువు, తమ్మిడికుంట చెరువులను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర ముందస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, మాదాపూర్ డివిజన్ ఏసీపీ సీహెచ్. శ్రీధర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్‌తో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు లో పాల్గొన్న

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారితో కలిసి మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ నందు డివిజన్ బీ=ూ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిగ్రాడ్యుయేట్ మీజ ఓటరు నమోదు ప్రక్రియలో ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమ్యూనిటీ వాసులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను తెలుసుకోవడం జరిగింది. అలాగే అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటరు నమోదును పూర్తి చేసుకొని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్ యువ నాయకులు సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాకేష్ రెడ్డి, భవాని, అనిల్ కుమార్, సత్యం, సహారా వెల్ఫేర్ అసోసియేషన్ వారు, నివాసులు తదితరులు పాల్గొన్నారు.

మిన్నర్ టీ పాయింట్ ఇనాగ్రేషన్ కు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 5 లో గల మిన్నర్ టి పాయింట్ ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వచ్చి ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా టీ పాయింట్ యాజమాన్యానికి మంచి నాణ్యత గల టి అందించాలని సూచించారు ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ డివిజన్ అధ్యక్షులు సత్యంచారి ఎల్బీనగర్ అధ్యక్షులు రవి ముదిరాజ్ మాజీ వార్డు కమిటీ సభ్యులు మహమ్మద్ సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు

భూ వినియోగ మార్పులకు త్వరగా అనుమతులు ఇవ్వాలి - హెచ్ఎండిఏ ఎండికి

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినతి



తెలుగు కే న్యూస్ ఎల్బీనగర్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలో భూ వినియోగ మార్పులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు హెచ్ఎండిఏ ఎండి శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో గతంలో ఓపెన్ స్పేస్ కన్జర్వేషన్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోరుగా జోన్లుగా కేటాయించిన భూములను నివాస ప్రాంతాలుగా మార్చాలని ప్రతిపాదనలు సమర్పించారు ఇందుకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలలో గతంలోనే ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు గతంలో ఇండస్ట్రియల్ జోన్ నుంచి ప్రెసిడెంట్గా మార్చేందుకు జీవో జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో ఆ ప్రక్రియ నిలిపివేసింది విమర్శించారు ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న భూ వినియోగ మార్పులకు త్వరగా ఆమోదం తెలిపి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు